

మల్లంపేట్ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్‌లో విల్లాల కూల్చివేతలు..


# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

బుధవారం | 7 ఆగస్టు 2024 | పేజీలు 8


- మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అక్రమంగా నిర్మిస్తున్న విల్లాలు పుట్టింగ్ దశలోనే కూల్చివేతలు..
- మల్లంపేట్ సర్వే నెంబర్ 170/1 ప్రభుత్వ భూమిలో హెచ్ఎండిఏ అనుమతుల పేరిట అక్రమ కట్టడాలు..
- ఫిర్యాదు దారులు, పత్రికా విలేఖరులతో హైకోర్టు ఆర్డర్ ఉందన్న తహాశీల్దార్..
- మల్లంపేట్ బీజేపీ నేతకు ఇదే బదులు.. కావాలంటే డబ్ల్యుపి నెం. ఇస్తానంటూ రాసిచ్చిన ఎమ్మార్వో..
- సదరు ఆర్డర్ నెంబర్ ఆన్‌లైన్‌లో చెక్ చేసిన బీజేపీ నేత.. ఆర్డర్ ఫేక్ అని తెలిసి జేసికి ఫిర్యాదు..
- ఉన్నతాధికారుల ఆదేశాలతో.. మంగళవారం పోలీసు బందోబస్తుతో విల్లాలు కూల్చివేత..

# లక్ష్మీ శ్రీనివాస విల్లాల కూల్చివేత

## పెన్ పవర్ వరుస కథనాలతో స్పందించిన యంత్రాంగం..
## అక్రమ విల్లాలుగా తేల్చిన అధికారులు..

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్




ఆర్డర్ రాకముందే బోర్డు పెట్టుకుని నిర్మాణాలు..



-2లో

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్,ఆగస్టు 6:** మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం లక్ష్మీ శ్రీనివాస్ సంస్థకు మేడ్చల్ జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఝలక్ ఇచ్చింది.. పెన్ పవర్ దినపత్రికలో వరుస కథనాలకు అదనపు కలెక్టర్ స్పందించారు.. ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న విల్లాలలను మంగళవారం భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు.. బిల్డర్ లక్ష్మీ శ్రీనివాస్ సంస్థ మోసాలపై బాధితులు లబోదిబో మంటున్నారు.. వివరాల్లోకి వెళ్లితే.. మల్లంపేట గ్రామ సర్వే నెంబర్ 170/5 పేరుతో హెచ్ఎండిఏ అనుమతులు తీసుకుని..! సర్వే నెం.170/1 ప్రభుత్వ స్థలంలో లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ సంస్థ అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నట్టు

# కంచెలు ఏర్పాటు చేసి.. అడవులు పరిరక్షించండి..

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

- బహుదూర్‌పల్లిలోని ఆయుష్ వనాన్ని సందర్శించిన కలెక్టర్..
- అటవీ సమూహాలను పరిరక్షించాలని.. ప్లాస్టిక్ వినియోగాలను నిషేధించాలని అన్నారు..
- గండిమైసమ్మ ప్రాంతంలో ఉన్న స్నేక్ రెస్క్యూ సెంటర్‌ని సందర్శించారు..
- అక్కడ రెస్క్యూ చెయ్యబడ్డ వివిధ రకాల పాముల ఆహారపు అలవాట్లు కలెక్టర్ తెలుసుకున్నారు..



-3 లో

# ముందస్తు సమాచారం లేకుండా.. కేబుల్ కట్ చేసిన ఎలక్ట్రికల్ సిబ్బంది..

- పలు ప్రాంతాల్లో టీవీ ఇంటర్నెట్ సేవలకు అంతరాయం..
- జీహెచ్ఎంసీ పరిధిలో కేబుల్ కట్టింగ్స్ నిలిపివేయాలి
- కేబుల్ వైర్లను తొలగించడం అన్యాయం..
- విద్యుత్ అధికారుల తీరుతో సంక్షోభంలో ఇంటర్నెట్ కేబుల్ టివి పరిశ్రమ..
- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి "టీసీఐఎన్" పిఎ రాష్ట్ర అధ్యక్షులు దేగల సతీష్ బాబు..



-4 లో

# లక్ష్మీ శ్రీనివాస విల్లాల కూల్చివేత..




















**- మొదటి పేజీ తరువాయి**

దుండిగల్ రెవెన్యూ అధికారుల సర్వేలో తేల్చారు.. వక్రమార్గంలో విల్లాలకు హెచ్‌ఎండీఏ అనుమతులు తీసుకున్నారని స్థానికులు ఫిర్యాదులు ఒకవైపు, వార్తా కథనాలు ఒకవైపు ఒత్తిడి పెరగడంతో దుండిగల్ తహశీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతీన్ 15-04-2024 న, జాయింట్ సర్వే నిర్వహించాలని హెచ్‌ఎండిఏ కమిషనర్‌కు లేఖ రాశారు.. అప్పటి వరకు పనులు నిలిపి వేయాలని లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ సంస్థకు దుండిగల్ రెవెన్యూ అధికారులు సూచించారు.. ప్రస్తుత నిర్మాణాలు, సర్వే నెంబర్ 170/1 ప్రభుత్వ భూమిలో ఉన్నాయని, నిర్మాణాలు చేపడితే కఠనచర్యలు తప్పవని జూలై 11న ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టారు.. అయినప్పటికీ సదరు బిల్డర్ ఓ నాయకుని సిఫార్సులతో రేయింబవళ్ళు నిర్మాణ పనులు చేపట్టారు.. ఓవైపు పెన్ పవర్ కథనాలు, మరోవైపు స్థానిక బీజేపీ నేత సోమవారం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్ళి ప్రశ్నించగా.. మేడ్చల్ జిల్లా రెవెన్యూ యంత్రాంగం జోక్యం చేసుకోకుండా హైకోర్టు ఆర్డర్ ఉందని తహశీల్దార్ బుకాయించడంతో.. సదరు బీజనేత డబ్ల్యుపి నెంబర్ అడిగి తీసుకుని సెర్చ్ చేయగా.. ఫేక్ ఆర్డర్‌కు తహశీల్దార్ వత్తాసు పలికారని అర్థమైంది.. బీజేపీ నేత వెంటనే అదనపు కలెక్టర్, ఆర్డీవోకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.. వెంటనే ఆర్డర్ పరిశీలించిన అధికారులు, మంగళవారం ఉదయం కూల్చివేశారు..

## 2021లో కలెక్టర్ ఆదేశాలు ఎమయ్యాయి..?

మల్లంపేట్ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ కబ్జాపై ఇప్పటికే పలు రుజువులతో..! 2021లో కలెక్టర్ ఎస్.హరీష్ ఆదేశాలతో 260 అక్రమ విల్లాలు మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు.. పంచాయతీ అనుమతుల పేరుతో బిల్డర్‌పై ఫోర్జరీ కేసులు నమోదు చేశారు.. హెచ్‌ఎండిఏ అధికారుల బృందం సందర్శించి, పరిశీలించారు.. 2022 అక్టోబర్ 3న హైకోర్టు డైరెక్షన్‌తో 208/విల్లాలను నిషేధిత జాబితాలో పెట్టారు.. సంబంధిత శాఖలకు వసతుల నిషేధానికి మెమోలు పంపించారు.. అయినప్పటికీ పనులు యధావిధిగా జరిగాయి.. నాడునిర్మాణ దశనుండి రంగులు పూర్తిచేసుకుని నివాసాలు ఉండే స్థాయికి వచ్చాయి..

**లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ కట్టడాలను సీరియస్ గా తీసుకున్న రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మంగళవారం ఉదయమే లక్ష్మి నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న అక్రమ విల్లాలను భారీ పోలీస్ బందోబస్తుతో చేరుకుని కూల్చేశారు. దుండిగల్ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఎస్సై రామ్మోహన్ రెడ్డి, పోలీసుల పహారాలో కూల్చివేతలు చేపట్టారు.డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి సమక్షంలో కూల్చివేతలు చేపట్టారు. అయితే బాధితులు లక్ష్మి శ్రీనివాస్ సంస్థ విల్లాల కోసం తమను మోసం చేసి రూ. కోట్లు వసూలు చేశారని ఘటన స్థలంలో ఆవేదన వ్యక్తంచేశారు. అయితే లక్ష్మి శ్రీనివాస్ నిర్మాణ సంస్థ కబ్జాకు యత్నించిన రూ.25 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని రక్షించాలని, కబ్జా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..**

## హెచ్చరిక బోర్డులు పలుమార్లు తొలగించిన లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్..

అధికారులు సంబంధిత స్థలం ప్రభుత్వ స్థలమని, అక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ జూలై 11న రెవెన్యూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.. అదేరోజు సాయంత్రం బోర్డు మాయం.. వెంటనే 12న మరో బోర్డు పెట్టారు.., మళ్ళీ తొలగించారు.. చివరికి మూడోసారి పెట్టిన బోర్డు సాక్షిగా రేయింబవళ్ళు పనులు చేసి.. గ్రౌండ్ వర్క్ పూర్తి చేశారు.. హైకోర్టు ఆర్డర్ డ్రామా సక్సెస్ అయిఉంటే..! బహూశా మంగళవారం కూల్చివేతలు ఉండేవి కాదేమో..! ప్రభుత్వ భూములు, చెరువులు, కట్టుకాలువల కబ్జాలపై "పెన్ పవర్" దినపత్రిక అనునిత్యం ప్రత్యేక కథనాలతో పాఠకులకు అధిస్తున్నది పాఠకులకు విదితమే.. నేతల సిఫార్సులు ఉన్నప్పటికీ, పెన్ పవర్ వరుస కథనాలతో మంగళవారం కూల్చివేతలు చేపట్టారు..




## అక్రమ కేసులను
# న్యాయపరంగానే ఎదుర్కొంటాం

పెన్ పవర్ తెలుగు దిన పత్రిక మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో ఆది నుంచి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం పై అనేక కథనాలు ప్రచురించింది, పెన్ పవర్ వరుస ప్రభుత్వ భూకబ్జాల కథనాలు ప్రచురిస్తుండటంతో... అటు జిల్లా మేజిస్ట్రేట్/కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉన్నతాధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి స్పందించి మరీ ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో అన్నింటిని ఒక్కొక్కటిగా స్వాధీనం చేసుకుంటున్నారు.. ఈ క్రమంలోనే ఇన్నాళ్లు అవినీతికి కొమ్ము కాస్తున్న అధికారులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.. తమ అవినీతి కంపు ఎక్కడ బయటపడుతుందోనని, తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు.. పెన్ పవర్ దిన పత్రికలోఉన్న రిపోర్టర్లను టార్గెట్ చేస్తూ, నేరుగా ఎదురుకునే ధైర్యం లేక.. వక్రమార్గంలో కేసులు పెట్టేందుకు చూస్తున్నారని, మేనేజ్ మెంట్ దృష్టికి వచ్చింది.. కానివ్వండి, అది చూద్దాం.. న్యాయంగా ప్రభుత్వ భూములు కాపాడాల్సిన కొంతమంది అధికారులే.. దగ్గరుండి అక్రమార్కులతో చేతులు కలిపి.. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ప్రభుత్వంలో జీతాలు తీసుకుంటూ ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ భూములు అప్పనంగా కట్టబెట్టి, కబ్జాలు చేసేందుకు వంత పాడుతున్నారు... నిజాలు నిర్భయంగా రాసే పెన్ పవర్ పై విషం చిమ్మడానికి ఏమాత్రం వెనకాడటం లేదు అవినీతి అధికారులు. అయినా మేము దేనికైనా సిద్ధంగా ఉన్నాం, ఎంతవరకైనా వెళ్తాం, దీనిని న్యాయ పరంగానే మేము తేల్చుకోవాలని నిర్ణయించుకున్నాం... ఏదేమైనా మేం తగ్గేదే లేదు. కేసులు పెట్టి మా గొంతు నొక్కాలని చూస్తే, ఒక్క గొంతే.. వెయ్యి గొంతులవుతుందని గుర్తుంచుకోండి. ఆగస్టు 6వ తేదీన ఓ అధికారి కబ్జాదారులు ఎవరెవరితో మాట్లాడాడో..? పెన్ పవర్ విలేఖరిపై మరిన్ని కేసులు పెట్టేందుకు చేసే ప్రయత్నాలు, మా దృష్టికి వచ్చాయి.. అన్ని బయటికి వస్తాయి లీగల్ గానే తేల్చుకుంటం..! ప్రభుత్వ భూములు కబ్జా అవ్వటంలో ఆ అధికారి పాత్ర ఏంటో కూడా నిజాలు నెగ్గు తేలుస్తాం...? ఆ అధికారి పై న్యాయపరమైన ఎంక్వైరీ కూడా వెనుకాడం... మేము ఏ పార్టీలకు కొమ్ము కాయం... నిజాలు నిర్భయంగా చెబుతాం... మా ఇజం జర్నలిజం... మా కులం, పాఠకులం... మాపై బురదజల్లే కార్యక్రమం జరుగుతున్నప్పటికీ... పాఠకుల ఆదరణ మాత్రం మాపై రోజురోజుకు ఇంకా పెరుగుతుంది... వారి స్పూర్తితోనే అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా మరిన్ని ఆ అధికారుల అవినీతి కథనాలు ప్రచురిస్తాం... ప్రజల గుండె చప్పుడై వినిపిస్తాం... ప్రశ్నించడం మన హక్కు అని ప్రజా గొంతుక వినిపిస్తాం..

ఎడిటర్, పెన్ పవర్.

# కంచెలు ఏర్పాటు చేసి.. అడవులు పరిరక్షించండి..





**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 6:** దుండిగల్ గండిమైసమ్మ మండలం బహదురుపల్లి లోని ఆయుష్ వనాన్ని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు సందర్శించారు.. అక్కడ పెరుగుతున్న వనమూలికలను సంరక్షించుతూ వాటి సంఖ్య పెంచి అటవీ స్థలం ఆక్రమణకు గురికాకుండా చుట్టూ కంచె ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ సూచించారు.. జిల్లాలో గాజులరామారం, సూరారం, బౌరంపేట, గౌడవెల్లి మొదలైన ప్రాంతాలలో ఉన్న అటవీ సమూహాలను పరిరక్షించాలని వాటికి కూడా ఇక్కడ ఏర్పాటు చేసినట్టు కంచెలు ఏర్పాటు చేసి సంరక్షించాలని సూచించారు. ఈ వనాన్ని సందర్శించే ప్రజలకు మరిన్ని సౌకర్యాలను ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి వ్యర్థాల నిర్మూలనకు, తగిన కృషి చేయాలన్నారు. వైల్డ్ లైఫ్ అనిమల్ ఆక్ట్ 1972 ప్రకారం అటవీ ప్రాంతం ఆక్రమణకు గురైతే తగిన చెర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ అధికారులు తెలియజేసారు..

అనంతరం గండిమైసమ్మ ప్రాంతంలో ఉన్న స్నేక్ రెస్క్యూ సెంటర్ని సందర్శించి అక్కడ రెస్క్యూ చెయ్యబడ్డ వివిధ రకాల పాములను వాటి ఆహారపు అలవాట్లు అవి ఏ విదంగా సంచరిస్తాయో వాటి విధి విధానం గురించి అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా పాముకాటుకు గురి అయినప్పుడు ముఖ్యంగా భయపడకుండా కాటుకు గురి ఐన శరీర భాగాన్ని అతిగా కదపకుండా దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లాలని అటవీ శాఖ వారికీ కూడా తెలియచేయాలని తెలిపారు. పాముల విషయంలో మూఢ నమ్మకాలను నమ్మరాదని సమాజంలోని అపోహలను దూరం చెయ్యాలని తెలియచేసారు.




అనంతరం స్వచ్ఛదనం – పచ్చదనం లో భాగంగా స్నేక్ రెస్క్యూ సెంటర్ లో మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు డి ఎఫ్ ఓ జానకి రామ్ మరియు , సంబంధిత అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు..

# స్వచ్ఛదనం-పచ్చదనంకార్యాక్రమంలో పాల్గోన్న మంత్రి పొన్నం

**సిద్దిపేట, పెన్ పవర్ ఆగస్టు 6:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కొచ్చెరువు వద్ద స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్,కలెక్టర్ మను చౌదరి పాల్గోన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ స్వచ్ఛదనం – పచ్చదనం ప్రారంభమై రెండు రోజులు అవుతుంది 9 వ తారీకు వరకు కొనసాగుతుంది. ప్రభుతం ఎన్ని కార్యక్రమాలు తీసుకున్న ప్రజలు భాగస్వామ్యం కావాలి. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం ద్వారా ప్రజలందరూ కూడా ఒక మొక్క నాటాలి దాన్ని కాపాడుకోవాలి. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ముందు ముందు చొరవ తీసుకుంటాం. ప్రభుత్వ భూములపై ఎవరు కన్నువేసిన కబ్జాలు చేసిన జరగకుండా చూడవలసిన బాధ్యత అధికారులది. ఆనాడు సంజయ్ గాంధీ మాటలు వినకపోవడం వల్లె నేడు లక్షలు వెచ్చించి ప్రభుత్వమే వన మహోత్సవ కార్యక్రమం చేయడం జరుగుతుందని అన్నారు.

# హైదరాబాద్ లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

## 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్. 15 వేల మందికి ఉద్యోగాలు

## అమెరికాలో సీఎంతో చర్చలు జరిపిన కంపెనీ ప్రతినిధి బృందం..

**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 6:**ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ లో దాదాపు 15 వేల మందికి ఉద్యోగాలు కల్పించేలా సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, అధికారుల బృందం కాగ్నిజెంట్ రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. భేటీలో ఈ మేరకు ఒప్పందం జరిగింది. గత ఏడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సంద ర్భంగా ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేం ద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది.


# ముందస్తు సమాచారం లేకుండా.. కేబుల్ కట్ చేసిన ఎలక్ట్రికల్ సిబ్బంది..

- పలు ప్రాంతాల్లో టీవీ ఇంటర్నెట్ సేవలకు అంతరాయం..
- జీహెచ్ఎంసీ పరిధిలో కేబుల్ కట్టింగ్స్ నిలిపివేయాలి
- కేబుల్ వైర్‌లను తొలగించడం అన్యాయం..
- విద్యుత్ అధికారుల తీరుతో సంక్షోభంలో ఇంటర్నెట్ కేబుల్ టివి పరిశ్రమ..
- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి "టీసీఐఎస్" పిఎ రాష్ట్ర అధ్యక్షులు డేగల సతీష్ బాబు..





**హైదరాబాదు, పెన్ పవర్, ఆగస్టు 6:** జీహెచ్ఎంసీ పరిధిలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా విద్యుత్ శాఖ అధికారులు అత్యంత దుర్మాగంగా వ్యవహరిస్తున్నారని "టీసిఐఎస్‌పిఏ" ఆరోపించారు.. ఇంటర్ నెట్, టీవీ ఫైబర్ కేబుల్ తొలిగింపులను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ కేబుల్ టీవీ, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ అసోసియేషన్(టీసీఐఎస్ పిఏ) రాష్ట్ర అధ్యక్షులు డేగల సతీష్ బాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మహానగరంలో స్తంభాలపై ఉన్న కేబుల్ టివి వైర్‌లను విద్యుత్, జిహెచ్ఎంసి అధికారులు నిర్దాక్షిణ్యంగా తొలిగించడం అన్యాయమని,దీనితో తమ జీవనోపాధి పుర్తిగా దెబ్బతింటుందని అయన ఆవేదన వ్యక్తం చేసారు.. కేబుల్ వ్యవస్థను తొక్కేసేందుకు కార్పొరేట్ వ్యవస్థ కుట్రలలో భాగంగానే కేబుల్స్ కట్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం విధి విధానాలు రూపొందిస్తే తాము ఎలక్ట్రికల్ పోల్ ట్యాక్స్ కట్టెందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ కేబుల్ కట్టింగ్స్ ఆపకపోతే కేబుల్ వ్యవస్థ మీద ఆధారపడ్డ లక్షలాది కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. కట్ చేసిన కేబుల్స్ ను తిరిగి జాయింట్ చేసేందుకు లక్షలాది రూపాయలు ఖర్చవుతున్నాయని అన్నారు. సమస్యలపై గత ప్రభుత్వానికి ఎన్నోమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ పట్టించుకోలేదని. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి రాగానే మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ శాంతకుమారిలను కలసి తమ సమస్యలు వివరిస్తామని అన్నారు. అత్యంత దుర్మాగంగా కేబుల్స్ కట్ చేయడం వల్ల వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటర్ నేట్ వ్యవస్థ, కేబుల్ వినియోగదారులకు న్యాయం చేయాలన్నారు. స్మార్ట్ సిటీ, గ్లోబల్ సిటీ చేసి జిహెచ్ఎంసీని సుందరీకరణలో తామూ భాగస్వాములం అవుతామని అన్నారు. తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు ఏర్పాటు చేసినట్లు సింగల్ కేబుల్ విధానం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఉపాధ్యక్షులు సలాం, కార్యవర్గ సభ్యులు జైపాల్, పూర్ణచందర్, శివాజీ, రమణ, సతీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు







# తెలంగాణ సాధన కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు జయశంకర్ సార్

## మంథని పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు మోదుంపురం విజయ్



**మంథని, పెన్ పవర్ ఆగస్టు 6:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం పరితపించిన మహనీయుడు, తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని మంథని పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు మోదుంపురం విజయ్ అన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త జయశం కర్ జయంతిని పురస్కరించుకొని మంథని పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి మంథని పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మంథని పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ జాతి ముద్దుబిడ్డ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ సేవలు మరువలేనివని అన్నారు.
ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నష్టాలను, కష్టాలను తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని ప్రజలకు వివరిస్తూ, ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారన్నారు. తెలంగాణ ప్రాంతం ఆంధ్ర పాలకుల వల్ల అణగారిపోయి అభివృద్ధికి నోచుకోకుండా ఉందని వారి నుండి విముక్తి కోసం తెలంగాణ ప్రాంతంలో మన నీళ్లు,మన నిధులు,మన ఉద్యోగాలు కావాలని, కోరుకున్న వ్యక్తులలో మొదటి వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. జయశంకర్ సార్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం నాయకులు తంగళ్ళపల్లి మధుకర్, వంగల తిరుమలేష్,గుండోజు ప్రవీణ్, దేవరకొండ నగేష్,కనపర్తి నరేష్. సిరికొండ నాగన్న, కందుకూరి రామ్మూర్తి, బొల్లంపల్లి లక్ష్మణ్, కొమురోజు వేణు, కోమురోజు శ్రీనివాస్, కొండపాక సత్యప్రకాష్, బోగోజు శ్రీనివాస్, కొమురోజు మారుతి, గర్రెపల్లి సత్యనారయణ. వెంకన్న. గుండోజు భాస్కర్, మూగల ప్రకాష్,రాజు, సిరికొండ శ్రీనివాస్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రుణమాఫీ కాలేదా-ఈ హెల్ప్ లైన్ కు కాల్ చేయండి



**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 6:** తెలంగాణ ప్రభుత్వం మూడు విడతల్లో రుణమాఫీ అమలు చేస్తోంది. ఎన్నికల సమయంలో రూ 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పటికే రెండు విడతల నిధులు విడుదల చేసింది. రెండు లక్షల వరకు ఉన్న రుణాలను ఆగస్టు 15 లొగా మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, పలు కారణాలతో రుణమాఫీ అందలేదని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. రుణమాఫీ కాని రైతుల కోసం బీఆర్ఎస్ హెల్ప్ లైన్ ప్రారంభించింది.రైతు రుణమాఫీ అర్హత ఉన్నా చాలామంది రైతులకు రుణమాఫీ జరగలేదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రుణమాఫీ చేస్తామని చెప్పి. ఎనిమిది నెలలు గడిచినా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రుణమాఫీ జరగని రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ తరపున హెల్ప్లైన్ అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. 83748 52619 నంబర్కు ఫోన్ చేసి రైతులు వివరాలు చెప్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రుణాలు మాఫీ జరిగేలా చూస్తామని నిరంజన్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో దాదాపు 60 లక్షల మంది రైతులు ఉన్నారని నిరంజన్ రెడ్డి లెక్కలు చెప్పారు. ఇప్పటివరకూ 16 లక్షల మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. రైతు రుణమాఫీకి మొదట రూ.40 వేల కోట్లు ఖర్చవుతాయని చెప్పి తర్వాత రూ.30 వేల కోట్లకు తగ్గించారని, బడ్జెట్లో రూ.25 వేల కోట్లు మాత్రమే కేటాయించారని వివరించారు. రుణమాఫీ కోసం రైతు బంధును నిలిపివేసారని విమర్శించారు. కాంగ్రెస్ అమలు చేస్తామన్న రైతు భరోసా కోసం ఏటా రూ.30 వేల కోట్లు ఖర్చవుతాయని వివరించారు. ఇప్పటివరకూ రైతు భరోసాపై ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ప్రశ్నించారు.కేసీఆర్ హాయంలో కేవలం రైతుబంధు కోసమే సీజన్ కు రూ.7,500 కోట్ల నిధులు ఖర్చు పెట్టామని చెప్పారు. 2014-18 మధ్య రూ.లక్ష లోపు రుణమాఫీ చేస్తేనే రూ.16 వేల కోట్లు ఖర్చయిందన్నారు. కానీ, కాంగ్రెస్ రూ.లక్షా 50 వేల వరకు రుణమాఫీ చేశామని చెప్తున్నప్పటికీ.. కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే ఖర్చయిందని వివరించారు. ప్రభుత్వం నిబంధనల పేరుతో అర్హత ఉన్న అనేక మంది రైతులకు రుణమాఫీ చేయకుండా అనర్హులను చేసారని మండిపడ్డారు.

# ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన..

## ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్



**సిద్దిపేట, పెన్ పవర్ ఆగస్టు 6:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో జయశంకర్ ఫోటోకు పూలమాల వేసి నివాళు లర్పించిన పోలీస్ అధికారులు మరియు కమిషనర్ కార్యాలయ సిబ్బందిఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, మాట్లాడుతూ.ప్రొఫెసర్ కొత్తపల్లి జయంకర్ గారు తెలంగాణ ఏర్పాటు విషయంలో అహర్నిశలు కృషి చేశారు, 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడని కొనియాడారు. నేటి యువత సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని సూచించారు సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, విష్ణు ప్రసాద్, ప్రసాద్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, సూపరింటెంట్లు ఫయాజుద్దీన్, అబ్దుల్ ఆజాద్, అనిషా, ఎస్బి ఎఎస్ఐ పద్మారావు, మరియు కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపేటలో కూల్చివేతలు




**మేడ్చల్, పెన్ పవర్ ఆగస్టు 6:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేటలో సర్వేనెంబర్. 170 శ్రీలక్ష్మి శ్రీనివాస నిర్మాణసంస్థ ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు లు మాయంఅయ్యాయి. తరువాత రాత్రికి రాత్రి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సమాచారం అందగానే రెవెన్యూ అధికారులు అక్కడకు చేరుకున్నారు. పోలీస్ భారీ బందోబస్తుతో కూల్చివేతలు ప్రారంభించారు. కూల్చివేతల కొనసాగిస్తున్నారు..

## ఆలయం కూల్చివేత.. హిందూవుల అందోళన

**రంగారెడ్డి జిల్లా, పెన్ పవర్ ఆగస్టు 6:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నీ కుర్మాల్గూడ జెఎన్నాయూఎం కాలనీలో హిందూ దేవాలయాన్ని రాత్రికి రాత్రి ధ్వంసం చేసారు దుండగులు. ప్రభుత్వ భూమిని కబ్జా యత్నం లో భాగంగా ఇతర మతస్తులు రాత్రికి రాత్రి జెండాలు కట్టారు. ప్రభుత్వ భూమి లో నిర్మించిన దేవాలయాన్ని రాత్రికి రాత్రి ఈ విధంగా హిందూ దేవాలయం ఒకటి మాత్రమే తొలగించడం పై హిందువులు మండిపడుతున్నారు. ఇంతకు హిందూ దేవాలయాన్ని తొలగించింది దుండగులు హ లేక అధికారుల?పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. బిసంఘటన స్థలానికి చేరుకున్న ఆదిభట్ల పోలీసులు,విచారణ ప్రారంభించారు. హిందూ దేవాలయం మరలా నిర్మించేతవరకు నిరసన ఆపమని స్తానికులు అంటున్నారు.

## నేరడిగొండ మండలం బందం వద్ద తప్పిన పెను ప్రమాదం

**అదిలాబాద్, పెన్ పవర్ ఆగస్టు 6:** అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం బందం దగ్గర పెను ప్రమాదం తప్పింది. జాతీయ రహదారిపై నిర్మల్ మలుపు వద్ద ఆర్టీసీ బస్సు- లారీ ఢీ కొన్నాయి. బస్సు పూర్తిగా రోడ్డు దాటిన తరువాత లారీ ఢీకొనడంతో ఘోర ప్రమాదం తప్పింది. సీసి కెమెరాలలో ప్రమాద దృశ్యాలు నమోదయ్యాయి. సీసి ఫుటేజ్ లో ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు వున్నారు. ఎలాంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడ్డారు. మహారాష్ట్ర లోని కిన్వట్ నుండి నిర్మల్ కు బస్సు వస్తుండగా ప్రమాదం జరిగింది.

## వేగంగా అభివృద్ధి అవుతున్న హైదరాబాద్

**సికింద్రాబాద్, పెన్ పవర్ ఆగస్టు 6:** దేశంలోని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం హైదరాబాద్. నగరంలో మౌలిక వసతుల కల్పన కోసం అందరూ కృషి చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరానికి స్థానికంగా ఆదాయం వస్తున్నప్పటికీ కేటాయింపుల్లో న్యాయం జరగడం లేదు కేటాయింపులు పెంచాలి. పాతబస్తీ తోపాటు బస్సులలో మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరము ఎంతైనా ఉంది. నగర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక విడుదల చేయాలని సీఎంను కోరారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. 15 తర్వాత నగరానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహిస్తామని అన్నారు.

## మద్యం మత్తులో స్నేహితుడిపై దాడి

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



**మేడ్చల్, పెన్ పవర్ ఆగస్టు 6:** మేడ్చల్ జిల్లా దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి గాగిల్లాపూర్ లో మద్యం మత్తులో స్నేహితుడు పై యువకుడు బీర్ బాటిల్ తో దాడి చేసాడు. సోమవారం సాయంత్రం గాగిల్లాపూర్ లో ఓ పర్మిట్ రూమ్ లో జరుగుతున్న గొడవకు సర్ది చెప్పడానికి వెళ్లిన యువకునికి తీవ్రగాయాలు అయ్యాయి. మద్యం మత్తులో మధు మరియు సాయి కి మధ్య గొడవ జరుగుతుండగా గౌస్ అనే వ్యక్తి సర్ది చెప్పడానికి వెళ్లాడు. వారి మధ్య లో ఉన్న గౌస్ కు మెడకు బీర్ బాటిల్ తగిలి మెడ చుట్టూ తెగింది. రక్తం మడుగు లో ఉన్న గౌస్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి ఆసుపత్రి కి తరలించారు.. స్దానికుల సమాచారం తో సంఘటన స్థలం చేరుకొని బాధితుడు గౌస్ సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసుకొని నిందితులైన సాయి,మధు లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. గాయాలైన గౌస్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## ఆర్టీసీ డ్రైవర్ల అందోళన

**కరీంనగర్, పెన్ పవర్ ఆగస్టు 6:** కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్ లో అద్దె బస్సుల డ్రైవర్ లు ఆందోళనకు దిగారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో తప్పుడు రిపోర్టును నిరసిస్తూ విధులను బహిష్కరించారు. డ్రైవర్ ల విధులను బహిష్కరించి నిరసన తెలుపడంతో అద్దె బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ప్రయాణీకులు ఇక్కట్ల పాలయ్యారు. డ్రైవర్ కి డ్యూటీ ఎక్కే సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేస్తే మద్యం సేవించినట్లు వచ్చిందని... అసలు ఆ డ్రైవర్ మద్యం తాగే అలవాటు లేని డ్రైవర్ కు మద్యం తాగినట్లు రిపోర్ట్ రావడం ఎంతవరకు సమంజసమని డ్రైవర్స్ ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం తాగకున్నా తాగినట్లు చూపిస్తున్న బ్రీత్ అనలైజర్ టెస్టు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బ్రీత్ అనలైజర్ మిషన్ ఫాల్ట్ వల్ల అలా వచ్చి ఉంటుందని అధికారులు చెప్పినప్పటికీ డ్రైవర్లు ససేమిరా అంటూ నిరసన కొనసాగించడంతో ప్రయాణికులు బస్సులు లేక ఆందోళన చెందారు.

# చెల్లెలు బెయిల్ కోసం ఢిల్లీలో కేటీఆర్

**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 6:** చెల్లెలు కవిత కు బెయిల్ కోసం కేటీఆర్ ఢిల్లీ గల్లీ గల్లీ తిరుగుతున్నాడు. తీహార్ జైలులో చెల్లెలు ములాఖత్ కోసం ఢిల్లీ వెళ్లి పెద్ద పెద్ద మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. కవితను బయటకు తీసుకురావడానికి న్యాయకోవిదులతో చర్చిస్తున్నామని కేటీఆర్, హరీష్ రావు చెప్తే బాగుండేది. పార్టీ ఫిరాయింపులపైన సుప్రీంకోర్టుకు వెళ్తాం, న్యాయనిపుణులతో చర్చిస్తామని బీఆర్ఎస్ నాయకులు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. పదేళ్లలో సుప్రీం కోర్టు ఒకటి ఉందని గుర్తు ఉందా మీకు . బీఆర్ఎస్ హయాంలో స్పీకర్లు ఫిరాయింపులపై ఎందుకు నోరు మెదపలేదు..? పదేళ్లలో 60 మంది కి పైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లను చేర్చుకొని రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి మీరు కాదా..? వేములవాడ నుంచి భారత పౌరుడు కాని వ్యక్తి ని ఎమ్మెల్యే చేసిన మీరా రాజ్యాంగం గురించి మాట్లాడేది.. భారత పౌరుడు కాదని కోర్టు స్పష్టంగా చెప్పినా బీజేపీ తో కుమ్మక్కై ధర్మాన్ని తొక్కపెట్టలేదా..? అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ను దూరం పెట్టిన విషయం మరిచిపోయారా..? లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను జీరో చేసిన విషయం మరిచిపోయారా. రెండు నెలల క్రితం జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచిన విషయం మరిచిపోయారా. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు అండగా ఉన్నారు. ఢిల్లీకి మీతో పాటు వచ్చిన ఎమ్మెల్యేలు అసలు మీ పార్టీలో ఉంటారా. కేటీఆర్, హరీష్ రావు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎమ్మెల్యేలు ఆ పార్టీలో ఉండరు. మూడు అసెంబ్లీ సమావేశాలకు రాని ప్రతిపక్ష నాయకుడి పైన బీఆర్ఎస్ నాయకుల్లో విశ్వాసం పోయిందని అన్నారు.
ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లను చేర్చుకున్నప్పుడు న్యాయకోవిదులు కనిపించలేదా. ఉప ఎన్నికలని పెద్ద మాటలు మాట్లాడుతున్నారు.. ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు సరైన సమాధానం చెబుతారు. రుణమాఫీ చేశాం.. ఐదు గ్యారెంటీలు అమలు చేస్తున్నాం.. ప్రజలు మాతోనే ఉన్నారు. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చింది బీఆర్ఎస్ హయాంలోనే. కుటుంబ సభ్యుల బెయిల్ కోసం ఢిల్లీలో చక్కర్లు కొట్టుకోండి కాని రాజ్యాంగం కోసమని చెప్పకండని అన్నారు.

# పంట నమోదుతోనే రైతులకు ప్రభుత్వ పథకాలు వర్తింపు... ఏవో రవి



**మద్దికేర, పెన్ పవర్ ఆగస్టు 6:** పంట నమోదు ద్వారానే రైతులకు ప్రభుత్వం అందజేసే ప్రభుత్వ పథకాలు అందుతాయి అని మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ 2024 సంవత్సరానికి సంబంధించి రైతులందరూ తమ సాగు చేసిన పంటలను అధికారుల ద్వారా పంట నమోదును చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. పంట నమోదు కొరకు రైతులు పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు మరియు బ్యాంక్ అకౌంట్ జిరాక్సను తీసుకుని వచ్చి రైతు సేవా కేంద్రాలలో పంట నమోదును చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మద్దికేర మండల పరిధిలోని గల మద్దికేర పడమర మరియు ఉత్తరం నందు వ్యవసాయ అధికారులు నిర్వహిస్తున్న పంట నమోదు కార్యక్రమం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు జాకీర్ హుస్సేన్,రాణి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ కు నివాళులు



**కరీంనగర్, పెన్ పవర్ ఆగస్టు 6:** ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ పమేలా సత్పతి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడతాయని అహర్నిశలు శ్రమించిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్ అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు..తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ గారు ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడారని వారి సేవలు మరువలేనివని అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలబడ్డారని కొనియాడారు. తెలంగా తెలంగాణ ఉద్యమం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. అలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాల్లో అధికారులు చురుకుగా పాల్గొనాలని అధికారులను సూచించారు .
ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ , బీసీ వెల్ఫేర్ అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేజీబీవీని పరిశీలించిన జిల్లా కలెక్టర్




**కోహెడ, పెన్ పవర్ ఆగస్టు 6:** కోహెడ మండలం తంగళ్ళపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అవసరమైన మౌలిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి తెలిపారు. ఆకస్మత్తుగా కోహెడ మండలంలోని తంగళ్ళపల్లి కేజీబీవీ ని సందర్శించి విద్యాలయంలో విద్యార్థులకు గల సౌకర్యాలను పరిశీలించారు. పదవ తరగతి క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థుల జీవశాస్త్రం పరిజ్ఞానాన్ని పరిశీలించి ఏదైనా సబ్జెక్టు అర్థం కాకపోతే సంబంధిత ఉపాధ్యాయులకు చెప్పాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులను వ్యక్తిగతంగా వారి సామర్థ్యాలను పరీక్షించి వారు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో గమనించి ప్రతి నెలలో ఒక్కొక్క సబ్జెక్టు చొప్పున అన్ని సబ్జెక్టులపై ప్రత్యేక క్లాస్ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

విద్యాలయానికి సిసి రోడ్, డార్మెంటరీ, దోమలు రాకుండా కిటికీలకు జాలి, కొత్త టాయిలెట్స్, బోర్ వెల్, సామూహిక ఇంకుడు గుంత కావాలని విద్యాలయ ప్రిన్సిపాల్ హిమబిందు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా విద్యాలయానికి అత్యవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడతానని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటి ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

కలెక్టర్ వెంట తాసిల్దార్ సురేఖ, ఈడబ్ల్యూఐడిసి ఏఈ సాయి తదితరులు ఉన్నారు.

# వీధి కుక్కల దాడిలో 81 గొర్రెల మృతి

**సిద్దిపేట, పెన్ పవర్ ఆగస్టు 6:** మద్దూరు మండల కేంద్రంలో వీధి కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలను పరిశీలించి గొర్రెల కాపరులను పరామర్శిస్తున్న గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దూరు మండల కేంద్రంలో నంగి చంద్రయ్య నంగి కొమురయ్య చెందిన గొర్రెల మందపై అర్ధరాత్రి వీధి కుక్కలు దాడి చేసి 81జీవాలను చంపాయని దీనితో గొర్రెల కాపర్లు 10 లక్షల రూపాయల నష్టపోయారని తెలిపారు సంవత్సరంలో రెండవసారి గొర్రెల మందపై కుక్కలు దాడి

చేశాయని అప్పుడు 40 జీవాలు చనిపోయాయని దీనితో పెంపకం దారులు ఆర్థికంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే స్పందించి వీరికి నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని కోరారు. మండలంలో అనేక గ్రామాలలో వీధి కుక్కల బెడద ఎక్కువై గొర్రెల మందల పై దాడులు చేస్తూ గొర్రెలను చంపుతున్నాయని దీనితో గొర్రెల కాపర్లు తీవ్రంగా నష్టపోతున్నారని అంతేకాకుండా గ్రామాలలో స్త్వైర్య వ్యవహారం చేస్తూ జనాలపై కూడా దాడులు చేసి గాయపరుస్తున్నాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కుక్కలు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# మహనీయుల ఆశయాలతో ముందుకెళ్తాం



**మంథని, పెన్ పవర్ ఆగస్టు 6:** అట్టడుగు వర్గాల కోసం త్యాగాలు చేసిన మహనీయుల ఆశయాలతో ముందుకు వెళ్తామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి, ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆయన బొక్కలవాగు వంతెనపై ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సర్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఇద్దరు కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సర్ తెలంగాణ సాధనలో ఉద్యమానికి ఊపిరిపోస్తే ప్రజా యుద్ధనౌక గద్దరన్న తెలంగాణ ప్రజా చైతన్యం కోసం పని చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రజా యుద్ధనౌకగా గద్దరన్న గొప్ప చరిత్రను సమాజానికి చూపించారని అన్నారు. ఆనాడు సాధారణ ఎన్నికల్లో గద్దరన్న పేరును అభిమానులను వాడుకుని ఆయన కూతురు వెన్నెలకు టికెట్ ఇచ్చి అందలం ఎక్కారని అన్నారు. ఎన్నికల కోసం సమాజాన్ని వాడుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎవరిని పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన ఎన్నికల్లో అవకాశం ఉన్నా గద్దరన్న కూతురుకు టికెట్ ఇవ్వలేదని, రాజకీయ అవకాశానికి దూరం చేశారని అన్నారు. ఈ సమాజంపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమలేదని, కేవలం అధికారం కోసమే ఆరాటపడుతారనేది ప్రజలు గమనించాలన్నారు. ఆనాడు గద్దరన్న పేరును అవార్డులు ఇస్తామని ప్రకటన చేశారే కానీ ఇప్పటి వరకు దాని ఊసే లేదని, కనీసం విధివిధానాలు కూడా ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మన ఓటును మనమే వినియోగించుకోకపోవడం మూలంగానే ఈనాటికి కాంగ్రెస్ పార్టీ అనాది ఆలోచనతోనే ముందుకు పోతాందన్నారు. మేధావులైన కోదండరాం, ఆవునూరి మురళీలాంటి వాళ్లు ఆలోచన చేయాలని, ఇంకా కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకడం మానుకోవాలన్నారు. గద్దరన్న మహనీయులలోఒకడుగా నిలువాలని, అందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. అలాగే మంథని గద్దరన్న విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ విగ్రహ ఏర్పాటు చేయకపోతే తాను పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా నెలకొల్పుతామని ఆయన స్పష్టం చేశారు. మహనీయుల స్ఫూర్తితో సమాజాన్ని మేలుకొల్పేలా కవులు కళాకారులను సమాయాత్తం చేస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, ఆరేపల్లి కుమార్, గర్రెపల్లి సత్యనారాయణ, బత్తుల సత్యనారాయణ, మంతెన లక్ష్మణ్, జంజర్ల శేఖర్, మాచిడి రాజు గౌడ్, కనవేన శ్రీనివాస్ యాదవ్ , వేల్పుల గట్టయ్య,ఆసిఫ్ ఖాన్, గొబ్బూరి వంశీ, పుప్పాల తిరుపతి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## హీరా గోల్డ్ కేసులో ముగిసిన ఈడి సోదాలు




**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 6:** హీరా గోల్డ్ కేసులో ఈడీ సోదాలు ముగిసాయి. సోదాల్లో 12 కొత్త లగ్జరీ కార్లను స్వాధీనం చేసుకున్నారు. 90 లక్షల నగదు, 25 కోట్ల విలువ చేసే బినామీ ఆస్తుల పేపర్ల సీజ్ చేసారు. నౌహీరా షేక్ పేరు మీదున్న 13 ఆస్తుల పత్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హీరో గోల్డ్ అధిపతి నౌహీరా షేక్ 400 కోట్ల వరకు అక్రమంగా సంపాదించినట్లు గుర్తించారు. దేశవ్యాప్తంగా 60కిపైగా నౌహీరా పై కేసులు వున్నాయి. లోక్గా 72 వేల మంది బాధితుల్లో కేవలం 3 % మందికి మాత్రమే డిపాజిట్ దారులు నగదు వెనిక్కి ఇవ్వడానికి హీరా గోల్డ్ సంస్థ అంగీకరించింది. 5600 కోట్లలో కేవలం 317 కోట్లు క్లెయిమ్ చేసేందుకు నౌహీరా ముందుకు వచ్చింది. హీరా గోల్డ్ పై విచారణ కొనసాగుతోంది.

## రాజన్న ఆలయం నుండి 27 మంది ఉద్యోగులు బదిలీ

**వేములవాడ, పెన్ పవర్ ఆగస్టు 6:** రాజన్న ఆలయంనుంచి 27మంది ఉద్యోగులు బదిలీ అయ్యారు. రాష్ట్రంలో సీనియార్టీలో భాగంగా అదనంగా మరో ఇద్దరు ఉద్యోగులను అధికారులు బదిలీ చేసారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యక్తిగత కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సూపరిండెంట్ గోలి శ్రీనివాస్ బదిలీఅయ్యారు. వేములవాడ రాజన్న ఆలయం నుండి ఏఈవో 2, పర్యవేక్షకులు 7, సీనియర్ అసిస్టెంట్లు 8, జూనియర్ అసిస్టెంట్లు 10 మంది, డిఈ 1 తో కలిపి మొత్తం 27 మంది బదిలీఅయ్యారు. యాదగిరిగుట్ట, కొండగట్టు, కొమురవెల్లి, భద్రాచలం ఆలయాలకు వేములవాడ ఆలయ ఉద్యోగులను బదిలి చేసారు. ఉత్తర్వులు అందుకున్న మూడు రోజుల్లో సంబంధిత ఆలయాల్లో విధుల్లో చేరాలని దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసారు.

## ప్రైవేట్ ఆసుపత్రి సీజ్




**దోర్నకల్, పెన్ పవర్ ఆగస్టు 6:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఆర్ ఎంపి డాక్టర్ నడిపిస్తున్న ఓ ప్రైవేట్ ఆసుపత్రిని సీజ్ చేశారు జిల్లా వైద్యాధికారి కళావతి భాయి. మరిపెడ మండల కేంద్రంలో ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా వైద్యాధికారి విస్తృతంగా తనిఖీ చేసారు.. గిరిజన ప్రాంతంలోని అమాయక గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని స్థాయిని మించి వైద్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శంకర్ దాదా ఎంబీబీఎస్ తరహాలో అర్హతలు లేకుండా ఆసుపత్రులను నడిపిస్తుండటం తో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.. నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులను నడిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు.

# సంగారెడ్డి జిల్లాలో భారీగా బంగారం పట్టివేత




**సంగారెడ్డి, పెన్ పవర్ ఆగస్టు 6:** ముంబై నుంచి హైదరాబాద్ వెళు_న్న ఆరెంజ్ ట్రావెల్స్ బస్సులో 4.8 కిలోల బంగారాన్ని సంగారెడ్డి టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. బంగారు నగలకు సంబంధించి సరైన ఆధారాలు లేకపోవడంతో బంగారాన్ని సీజ్ చేసారు. కంకోల్ టోల్ ప్లాజా వద్ద పోలీసులు వాహన తనిఖీ చేస్తుండగా బ్యాగులో బంగారం బయటపడింది. సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ లో బంగారం బ్యాగుతో ఉన్న వ్యక్తిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్పగించారు.

# తుమ్మిళ్ల లిఫ్ట్ మోటార్లను ఆన్ చేసిన ఎమ్మెల్యే విజయుడు

**పంపింగ్ ను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే సంపత్**

**అలంపూర్, పెన్ పవర్ ఆగస్టు 6:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడు తుమ్మిళ్ల లిఫ్ట్ మోటార్లను ఆన్ చేయడం వివాదంగా మారింది. కాంగ్రెస్ నేత సంపత్ కుమార్ పంపింగ్ ను అడ్డుకున్నారు. రైతుల సమస్యలను గుర్తించి సాగునీటిని విడుదల చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే విజయుడు ఆగ్రహం వ్యక్తం చేసారు. రైతులతో కలిసి తుమ్మిళ్లకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే రోడ్డుపై భైఠాయించారు. ప్రశ్నించిన ఎమ్మెల్యేను, రైతులను పోలీసులు అరెస్ట్ చేసారు. .

# ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో నిర్వహించాలి...

**వరద సమస్యను పరిష్కరించిన డీఎల్పిఓ...**

**అభినందించిన గ్రామస్తులు...**



**కొత్తగూడెం , పెన్ పవర్ ఆగస్టు 6:** : అధికారులు ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో నిర్వహించాలని డిఎల్పీ ఓ సుధీర్ అన్నారు . మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక గ్రామంలో సుమారు 6, 7 సంవత్సరాల నుండి అపరిష్కృతంగా డ్రైనేజీ, వర్షపు నీటి సమస్య ఉన్నదని ఆయనకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారన్నారు. గత నెల రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తూరుబాక గ్రామంలో ప్రతి ఇంటి ముందు వరద నీరు నిలబడి ఇంట్లోకి వచ్చి ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. అనంతరం వర్షపు నీరు నిలువ ఉన్న ప్రాంతాలను గుర్తించి జెసిబి ద్వారా పెద్ద కాలవను తవ్వినీ చారు. సమస్యపై సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ అధికారులు ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు.

# మెట్ పల్లి మునిసిపల్ లో స్వచ్ఛదనం పచ్చదనం

**ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**

**ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలి**


**రాణవేణి సుజాత సత్యనారాయణ**

**మెట్ పల్లి, పెన్ పవర్ ఆగస్టు 6:** మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనము పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం మెట్ పల్లి పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేణి సుజాత సత్య నారాయణ ప్రారంభించారు. అనంతరం మున్సిప ల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ ము స్వచ్ఛదనము పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా మంచిదని కొనియాడారు. ఇది ప్రజలు గ్రహించాలని మన ఇంటిని మనమే శుభ్రం చేసుకునే విధంగా, మన ఇంటి పరిసరాల లో అపరిశుభ్రమైన వస్తువులలో నీరు ఉన్న తొలగించాలని, ఇంటి పరిసరాల లో ఇంటిలో చెత్తాచెదారాలు లేకుండా తొలగించి, ప్రతి ఒక్కరు వారి వారి ఇంటి పరిసరాలను పరిశుభరాంగా ఉంచాలని పట్టణ ప్రజలని కోరారు. స్వచ్ఛదనము కార్యక్రమంలో అందరు పాల్గొని దోమల బెడద లేకుండా చేయాలని, దోమల ద్వారా డెంగు మలేరియా లాంటి విషపూరితమైన రోగాలు వస్తునాయని, అవి రాకుండా ఉండాలంటే దోమలు పెరగకుండా నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. దీనికి మనం స్వచ్ఛదనం పచ్చదన కార్యక్రమం లో మన ఇంటి పరీసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.పట్టణ ప్రజలకు వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని, వాటిని నివారించే మార్గాన్ని చేపడుతున్నామని తెలిపారు. అన్ని గృహాల నుండి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయమని మరియు కంపోస్ట్ ఉత్పత్తి చేయాలని, వీధులు మరియు బహిరంగ ప్రదేశంలో శుభ్రం ఉంచుకోవాలని ప్రతి ఇంటి వద్ద ఇంటింటికి ముక్కలు నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించడం జరిగింది. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, వాటి బదులు కాటన్ సంచులను లేదా గోనె సంచులను వాడాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రానవేణి సుజాత సత్య నారాయణ, వైస్ చైర్మన్ బోయిన పల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ టి మోహన్, కౌన్సిలర్స్ భీమనాతి భవాని సత్యనారాయణ, ఓజ్జల బుచ్చిరెడ్డి, అంగడి పురుషోత్తం, డి ఈ టౌన్ ప్లాన్ ఆఫీసర్ , ఆర్ ఐ, హెల్త్ అసిస్టెంట్, మెప్మా టిఎంసి,, ఆర్ పి లు , అంగన్వాడీలు ఆశ వర్కర్లు, వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ మంత్రి గంగుల కమలాకర్ కనీస అవగాహన లేదు

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి, పెన్ పవర్ ఆగస్టు 6:: మాజీ మంత్రి గంగుల కమలాకర్ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. హైదరబాద్ లో అసెంబ్లీ సీఎల్ పీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక, మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం కట్టింది, కూలింది కూడా వాళ్ల హాయాంలోనేనని అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాళేశ్వరం పోయి సెల్ఫీలు దిగి ఫోటోలకు ఫోజులిచ్చి వచ్చాడని, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నీళ్లు నిలువ చేయొద్దని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు చెప్పిన విషయం బీఆర్ఎస్ నేతలకు తెలియదా? అని ప్రశ్నించారు. లక్ష కోట్లు అడ్డంగా దోచి కట్టిన కాళేశ్వరం మూడేళ్లలోనే కూలిపోయిందని, కాంగ్రెస్ హయాంలో కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం, పులిచింతల, నిజాంసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టులు ఇప్పటి వరకు చెక్కు చెదరలేదన్నారు. ఇష్టారాజ్యంగా ప్రజాధనాన్ని దోచిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారన్నారు. బావ, బామ్మర్ది ఢల్లీ?లో బీజేపీ నేతల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారని, శ్రీరాంసాగర్లో ఇప్పటికే 40టీఎంసీలు నీళ్లు వచ్చాయని, మరో 35టీఎంసీల నీళ్లు వస్తే దిగువనన్న అన్ని ప్రాజెక్టులు నిండుతాయన్నారు. మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాల వల్ల మరో 2, 3రోజుల్లో గోదావరికి పెద్ద ఎత్తున వరద రాబోతుందని, శ్రీరాంసాగర్



ప్రాజెక్టు వారం, పదిరోజుల్లో పూర్తిగా నిండుతుందన్నారు. గతంలో కన్నెపల్లి నుంచి ఎత్తిపోసిన నీళ్లను మళ్లీ సముద్రంలోకి వదిలారని, ఇంజనీర్ల సూచనల మేరకే మా ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఉమ్మడి కరీంనగర్కు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, మల్లన్నసాగర్ కోసం మామ, అల్లుడు కరీంనగర్ పొట్టకొట్టారన్నారు. మూడేళ్లలో కాళేశ్వరం నుంచి 90టీఎంసీల నీళ్లు ఎత్తిపోసి, మళ్లీ 40టీఎంసీలు సముద్రంలోకి వదిలారన్నారు. కొత్తగా కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల లక్ష ఎకరాల ఆయకట్టు కూడా రాలేదని, పదేళ్ల పాటు రైతులను నమ్మించి మోసం చేశారన్నారు. గంగుల కమలాకర్ లాంటి వాళ్లు చౌకబారు మాటలు బంద్ చేయాలని, రుణమాఫీపైన బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. పదేళ్ల కాలంలో ఎగ్గొట్టిన రుణమాఫీ కోసం బీఆర్ఎస్ భవన్లో హెల్ప్లైన్లు పెట్టాలని, వడ్డీతో సహా ఇప్పుడు రైతులకు రుణమాఫీ జరుగుతోందన్నారు.

ఒ కాంగ్రెస్ హయాంలో మాత్రమే సంపూర్ణ రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ ఒక చరిత్ర అన్నారు. రుణమాఫీ వల్ల రైతులు సంతోషంగా ఉన్నారని, బీఆర్ఎస్ పుట్టిందే అబద్ధాల పైన అన్నారు. వ్యవసాయం కోసం రాష్ట్ర బడ్జెట్లో రూ.72వేల కోట్లను కేటాయించామని, రైతు భరోసాతో పాటు పంటల బీమా కూడా అమలు చేస్తామని, సన్న వడ్లకు రూ.500బోనస్ ఇస్తామని వివరించారు.